ఉబ్బాగ్రేసర చక్రవర్తి (ప్రహసనము

SL.NO. 833

[illegible] నెం. [illegible]

[illegible]శైనర చక్రవర్తి ప్రహసనము.

[[illegible]]

కల్లకూరి నారాయణరాయనిచే

వ్రాయఁబడెను.

బుద్ధిరాజు నాగేశ్వరజగన్నాధరావుచే

ఏలూరు [illegible] ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడెను.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

1902

వెల 1 అణా.

శ్రీ మేధావి [illegible] రామమూర్తి [illegible].

లుబ్ధాగ్రేసర చక్రవర్తి ప్రహసనము.

గీ. [illegible], [illegible]
[illegible]
[illegible]
[illegible]

వాడుక ప్రకారము [illegible] చక్రవర్తిగారు [illegible] తీర్చుకొని, స్నానశాలలో [illegible], [illegible] నడుము [illegible] [illegible] సుఖముగా [illegible] ముఖమును [illegible], [illegible] వ్రాయున [illegible] నెడ [illegible] [illegible] చున్నట్లు చప్పుడు వినవచ్చెను.

చక్ర—ఎవరో తలుపు తట్టుచున్నారు—చూడవేమి ?

రామయ్య—(వాకిలి యొద్దకు పోయి) చిత్తం చూస్తాను (అని వెళ్లి చూచును)

చక్ర—ఇదుగో మాట-యెవరో తెలుసుకొని మరీ తలుపు తియ్యి. [illegible] కోసం కాని, [illegible] కోసం కాని, [illegible] కోసం కాని, వచ్చినవాళ్లయితే [illegible] ?

రామ—వచ్చినవాళ్ల స్థితినిబట్టి [illegible], యింట్లో [illegible] చెప్తాను.

చక్ర—సరే వెళ్లు, [illegible] జ్ఞాపకం చేశాను.

రామ—(మెల్లగా నడచి తలుపు సందులోనుండి వచ్చినవారిని [illegible] తలుపు తెరచి) రండి ! దయచెయ్యండి. (అని యజమానుని [illegible] [illegible] పోవును)

చక్ర—ఓహో ! విశ్వనాథం బావగారా ! దయచెయ్యండి (అని [illegible] చేతులూడిన కుర్చీ చూపును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] (ప్రకాశముగా?) ఎప్పుడు వచ్చారు ?

విశ్వ—ఇదిగో రావడం.

చక్ర—ఇంటివద్ద భోంచేసే బయలుదేరినారు కాబోలును?
విశ్వ—లేదండి-తెల్లవారుజామున నేమిభోజనం?
చక్ర—అలాగైతే భోజనానికి యింటికి వెళ్ళుతారు.
విశ్వ—వెళ్ళను, యీపూటకు ఆగాలి.
చక్ర—(తనలో) ఓరి పాపిష్టుడా—యీపూట యిక్కడనుంచి కదలవు కాబోలును! (పైకి) అలాగైతే త్వరగావెళ్ళి భోంచేసి రండి; మీతో కొంచెం మాట్లాడాలి (అని వీధిగుమ్మముతట్టుకు జూచి) ఎవరావచ్చేవారు—రామయ్యా! తలుపు వెయ్యలేదూ?

రామయ్య చని తలుపు మూయకపూర్వమే యొకరు లోపలికి వచ్చిరి; వేషముచేతఁ బండితునివలెఁ గానంబడుచుండుటచేత రామయ్య యేమియు ననలేక తబ్బిబ్బుపడుచుండఁగా నాయన బిలబిలఁ జని యొకబల్లపైఁ గూరుచుండెను.

చక్ర—(ముఖము చిట్లించుకొని) ఎవరు మీరు?
పండి—నేనా పండితుణ్ణి, కవనం చెప్పచాను, మీకీర్తిని మీమీద పద్యంకూర్చి తెచ్చాను. చదవమంటే చదువుచాను.
చక్ర—నేను వేరేపనిలో వున్నాను, రేపు రండి చూతాము.
పండి—ఈపూట రేలులో వెళ్ళిపోచాను.
చక్ర—అయితే యీసారెప్పుడైనా వచ్చినప్పుడు రండి.
పండి—నా జన్మంలో మళ్ళీ యిక్కడికి రాను.
చక్ర—(అనవాక్యములోఁ దనలో) వీడెవడో పిశాచంలా వున్నాడూ! (పైకి) బావగారూ! త్వరగా వస్తారు కాదూ?
విశ్వ—తరవాత అలాగే వస్తానుగాని, నేను మీకివ్వవలసిన దస్తు తీసుకువచ్చాను పుచ్చుకొని దస్తావేజిప్పించండి.
చక్ర—(వెగటుగాఁ దనలో) ఏదోవిధంగా బుజ్జగించి రోజులు రెండూ కాచెయ్యాలని నేననుకుంటూవుంటే యీముండాకొడుకప్పుడే సొమ్ము తెచ్చాడే! (పైకి) అలాగైతే మీరు నాలుగురోజులు పోయాక రావాలి, ప్రస్తుతము దస్తావేజిక్కడలేదు.
విశ్వ—పోనియ్యండి, దస్తావేజు తరువాత యివ్వవచ్చును, చిట్టాపుస్తకంలో సొమ్ము లెక్కచూచి పుచ్చుకొని జమకట్టించండి.
చక్ర—యీచిట్టాలన్నీ కోర్టులో వున్నాయి, వేరేవక వ్యాజ్యంలో దాఖలుచేశాము.
విశ్వ—అలాగైతే నాలెక్కనువట్టి సొమ్ము డిపాజిట్టుగా వుంచుతాను. నాకు రసీదిచ్చి, యీరేటినుంచి వడ్డీ పుచ్చుకోకండి.

చక్ర—(తనలో) ఎన్నిచెప్పినా వీడు వదలిపోయేలాగు కనబడదు! (పైకి) మా రాజును జబ్బుచేసి రావడంలేదు. అతడులేనిదే సొమ్ము పుచ్చుకునేవా రెవరు?

విశ్వ—సొమ్ము నావద్దవుంటే ఖర్చు కాకమానదు- అంతగా మీరు పుచ్చుకోనంటే తక్షణం పోస్టాఫీసుకువెళ్ళి మనీఆర్డరు చేస్తాను.

చక్ర—(తనలో) నిజంగా వీడాలా చేసేవాడే- దీనివల్ల పోస్టుజవానుకు కూడా నావ్యవహారంగుట్టు తెలుస్తుంది! (పైకి) పోనియ్యండి మీ కంతయిబ్బం దెందుకూ- అలాగే పుచ్చుకుంటాను. నగదు తెచ్చారా- నోట్లా?

విశ్వ—వెనక నోసారి నగదు తెస్తే చెల్లరూపాయ లుంటాయని తిరగగొట్టడంచేత యీసారి నోట్లే తెచ్చాను.

చక్ర—నోట్లయితే డిస్కౌంటులేకుండా మారవు- నగదే తెప్పిస్తురూ.
విశ్వ—పోనియ్యండి- డిస్కౌంటుకూడా పుచ్చుకోండి. సరేనా?
చక్ర—బొంబాయినోటా- మద్రాసునోట్లా?
విశ్వ—మద్రాసునోట్లేలెండి.

చక్ర—అలాగా- అయితే వీలులేదు. వెనక నోసారి చాలా చిక్కులుపడి మద్రాసునోట్లు పుచ్చుకోనని వట్టుపెట్టుకున్నాను.
విశ్వ—పోనియ్యండి నేను బజారుకు పోయి యీనోట్లు మార్చి రూపాయలే తెచ్చి యిస్తాను. (అని లేచి వెళ్లును)

ఓ చదువరులారా! సాధారణముగా వడ్డివ్యాపారము చేయువా రందఱిమా గతులు నీవిధముగానే యుండును. వారు ఋణ మొసఁగినది మొదలు అప్పుగొన్న వారు ఋణవిముక్తులు కాకుందురుగాక యని కోరుచుందురు. వివిధములైన ఋణమును పెంచి వారియాస్తిని హరింపఁ జూచుచుందురు. మంచి గృహముకాని, తోఁటకాని, పంటభూమికాని కంటఁబడినచో వానిస్వంతవారు లెన్నఁడేనిఁ దమకడకు ఋణముకొఱకు వత్తురా యనియు, నవి తమవశ మగునా యనియుఁ జింతించుచుందురు! మన దేశమునం దెంతెంతలేసి సంసారములు ఋణమను మహాప్రవాహమునఁబడి కొట్టుకొనిపోవుచుండలేదు! డంబవ్యయములకు లోఁబడి ఋణగ్రస్తులగు గృహస్థుల యవివేకమును దురాశకులోఁబడి ఋణదాతలగు ధనవంతుల దుర్న్యయమును నేకీభవించి మనదేశమును గ్రమముగా దరిద్రసముద్రమునకుం దార్చుచుండెంగదా! ఋణము చేయవలసిన దుస్థితిఁ దప్పించుట కవకాశము లేనియెడల ఓ పరమేశ్వరా! మావారి కిట్టిస్వార్థపరాయణులకడ నప్పుఁ గొను దురదృష్టమైన లేకుండఁజేయుదువుగాక!

ఉద్ధ్యాగ్రేసర చక్రవర్తి ప్రహసనము.

చక్ర—(తనలో) ఇకర్రుడే కిటక్కి వదుల్చుకున్నాను- యిక నీపిశాచముంది. (రోగము నభినయించుచు) చూడండి- యివ్వాళ నాకు వంట్లో కొంచెం సుస్తీగా [illegible] ండి, విరోచనాలకు మందు పుచ్చుకున్నాను. పెరట్లోకి వెళ్లా [illegible] టూపుంటే యింతలో యీయనవచ్చాడు. మీరు యీపూటకు మధ్యాన్నం రండి.

వండి—అయితే మీరు పెరట్లోకి వెళ్ళిరండి వచ్చిందాకా కూర్చుంటాను.

చక్ర—(విసుగుతో) అయితే సుఖంగా కూర్చో. (అని లేచి లోపలికి జనుచు) రామయ్యా- వకమాట.

రాము—(వెంబడించును)

చక్ర—(రహస్యంగా) విశ్వనాథం గారు వచ్చినా- రాజమహేంద్రవరాన్నుంచి ఉత్తరాలు వస్తే యిప్పుడే రైలుకు వెళ్లినానని చెప్పు. ఈపిశాచాన్ని వెలపలికి సాగనంపి తలుపు వేసుకొని మరీ కూర్చో.

రాము—చిత్తం (అని మరలును)

వంటమనిషి—(ఎదురుగావచ్చి) అయ్యా! యివ్వాళ పెరట్లో పాదులవి యేవయినా నాలుగు కాయలు కొయ్యనా?

చక్ర—సరిసరి యింకానయం!- ముట్టుకున్నావంటే మాటదక్కదు సుమా.

వంట—స్వయంగా కష్టపడి అన్నికాయలు కాపించారుకదా- మీరు తినకపోతే యేం లాభం?

చక్ర—నువ్వు వట్టి తెలివిమాలినవాడవు సుమా! మన [illegible]ల్లో కూరగాయలు బజారుకు వెళ్లినవంటే వెయ్యింపుచ్చర పెట్టి కొంటారు. అంత లాభం వచ్చేటప్పుడు మనమే తినేస్తే యేముంది? మనకు కావాలంటే బజారులో కూరలు లేవూ?

వంట—(తనలో) నీభాగ్యమిట్లా [illegible]. నీవు తినదానికి పెట్టిపుట్టలేదు. (పైకి) పోనీ యిప్పుడే బజారులోనే తెస్తాను, యేమి తెమ్మంటారు?

చక్ర—[illegible] తెస్తూ— కొత్తమనిషిలాగు అడుగుతావేమి?

వంట—కాకరకాయలు తెస్తునాండి?

చక్ర—(ఉపేక్షతో) కాకరకాయలు వస్తున్నాయా! ముఖ్యంగా తేవాలి, యేలా యిస్తున్నారు?

వంట—వీశ సావలా-

చక్ర—అబ్బా!— అయినా చౌకగా యేడిసినట్టుంటాయి-

వంట—బంగాళాదుంపలు తేనా?

చక్ర—(హుషారుగా) మొన్న వెంకటచలంగారింటికి భోజనానికి వెళ్లినప్పుడు తిన్నాను- బంగాళాదుంపలకూరనంగా అది!

వంట—నెయ్యివుంటే నేనంతకంటె బాగా చేసి చూపిస్తాను.

చక్ర—నెయ్యి కూడా వుండాలీ! యేమున్నా మొత్తంమీద చప్పిడికూర- చప్పిడికూరంటే నాకు తలనొప్పి. సరేకాని, యింటిప్రాణస్నేహితులు వెళ్లితే బేరం కుదర్చిస్తారా? తెచ్చిన వమ్మకొని వాళ్లు యిల్లు పోయేవరకు వెళ్లితే మిగిలినవి యే కాడికో సారపోసి పోతారని యెన్నిమాట్లు చెప్పినా నా మాట వినిపించుకోవు కద? సరే వెళ్లు- యేదో రెండు మూడు డబ్బులు దాటకుండా యింట్లో అందరికీ సరిపోయేలాగు చూచి తెస్తువుగా.

వంట—డబ్బు యిప్పించండి.

చక్ర—(చిడిముడిపాటుతో) ఇప్పుడు నీకోసం పెట్టె తియ్యలేను- అరువు పట్టా.

వంట—బాజార్లో మనం బాకీ తీర్చలేదు, యిదివర కిచ్చిన దానికే యేడుస్తూవుంటే యిప్పుడుమళ్లీ యెవడిస్తాడు?

చక్ర—వాళ్లకంటే ముందు నీవే యేడుస్తావు- యేమీ తేవద్దు- పప్పు వండి, చారు పెట్టు.

వంట—పప్పు నిండుకుంది- చారుకు చింతపండు లేదు.

చక్ర—(కోపముతో) ఎప్పుడుచూచినా అదిలేదూ యిదిలేదూ అనే యేడుస్తావు! యేమీ లేకపోతే అన్నంవండి గంజిపోసేవుంచు. (అని చనంబోవును.)

వంట—పొయిలో పుల్లలమాట ?

చక్ర—దొడ్లో చెట్లకింద నేలమీదున్న నేరుకువచ్చిన చితుకులన్నీ అప్పుడే కాల్చివేశావు! అదేమిచేస్తావుంది— మళ్లీ యిన్ని చితుకులు ఏరితెమ్మని చెప్పు (అని మేడమీదికరిగి) రాఘవా! యేమిటి రాస్తున్నావు?

రాఘు—(చూచితనలో) నీకంటె వద్దుది! (అని వ్రాయుచున్న కాగితమును మడిచి చొక్కాజేబులో దాచుకొని) ఒక స్నేహితుడు ఉత్తరం వ్రాస్తే జవాబు వ్రాస్తున్నానండి.

చక్ర—అప్పుడే నీకు స్నేహితులూ, ఉత్తరాలూనా! యేడైయేళ్లు గడిచాయి వృథాగా రెండబ్బులు ఖర్చుపెట్టడం యెందుకని యిప్పటికి నేనెవరికీ ఉత్తరం రాసి యెరగను.

రాఘు—దీని కేంగాని—నా బైసికిలుమాట యేంచేశారు?

చక్ర—విడిచిన చోటే వుంది! యెరక్కపోయి పలకరించానుగాని వెళ్లు వెళ్లు. (అని యొక గదిలో ప్రవేశించును)

దాసు—అట్లనే మీకు పురుషోత్తముగారూ, నరసింహంగారూ మంచివాళ్లు. సరే ఉండి- నేను వాళ్ళను మించేటట్టు చేస్తాను. (అని సణుగుచుఁ గ్రింది కరుగును)

చక్ర—(ముందుకుఁ జూచి తనలో) పురుషోత్తం తాళంచెవులు తన అలమారున విడిచిపెట్టే పోయాడు. ఇప్పట్లో నేను కాక మరెవరైనా యీ పెట్టెమీదకు వస్తే అందులో వేమున్నా పోవలసిందే కద! (అనియలమారు వద్దకుఁబోయి) కానీ—వీడిందులో యేమిదాస్తున్నాడో చూతాము (అని తలుపు తెరచి పరిశీలించుచు) ఈ వాచీ, యీటోపీ వీడివే కాబోలు! యీ మేజోళ్ళూ, యీ శాలువ్లూ, యీ బొత్తాములూ యెవ్వరు కొన్నాడో! యీ కాగితాల కట్ట యేమిటిచెప్మా! (అని యొక కాగితము నెత్తి చూచి) అయ్యో! అయ్యో! యింకేముంది! అరిభద్రా! యెంతవాడవైనావురా! అప్పుడే నీకు ముండలూ—ఉత్తరాలూనా! మిగిలిన కాగితాలేమిటో? (అని యొక్కొక్కటే చూచుచు) ఇవన్నీ ముండలఉత్తరాలే! (వినుట నభినయించి) అదుగో వస్తున్నట్టున్నాడు-రానీ- డొక్కచీరి తాళ్ళు కుమ్ముతాను.

మహాలక్ష్మి—(చక్రవర్తిగారిభార్య, ప్రవేశించి) ఏమండో మీకోసం యిల్లంతా వెతుకులాడుతున్నాను. యిక్కడున్నారా- యెవరో మరాబు రవ్వలజిగినీ తెచ్చాడు.

చక్ర—తాకట్టుకా?

మహా—అమ్మకానికి-అది నాకు కొనిపెట్టక తప్పదు.

చక్ర—నాకిప్పుడు వళ్లు మండిపోతూవుంది- నన్ను పలకరించకు.

మహా—మీవొళ్లెప్పుడూ మండిపోతూనే వుంటుంది- అయినా యెందుకోసం?

చక్ర—పురుషోత్తంగాడు ముండలముఠాకోరై పోయినాడు- యిక మన సంసారం చెల్లు.

మహా—మీకెల్లా తెలిసింది?

చక్ర—(కాగితములు చూపుచు) ఇవన్నీ ముండలు రాసినఉత్తరాలే. ఒకటి చదువుతాను విను (అని యొక కాగితమును విప్పి చదువును.) "నాప్రియ స్నేహితుడైన పురుసోత్తంగారికి—మీ వేణనకి సీహారి వణ్ణాలుపెట్టి శాయంగల యున్నవం. యీమద్దిల్ల మీరు నామీద దయతప్పి రాటం మానేశాక యొక్కడి కెల్లుతున్నాదీ నాకు తెల్చింది. నేను మీమీద బెంగపెట్టుకున్నాను. వొక్కసారివొచ్చి కంటపడితేకాని బతకను. మీరువచ్చిందాకా నేను వణ్ణంతింటే మిమ్ముల్ని చంపుకు తిన్నట్టు."

మహా—వాడి నేమి చెయ్యమంటారు—యీతప్పంతా మీదే.

చక్రి—నే నేమి చేశానే?

మహా—వాళ్లకు వయసు వచ్చిందికదా—కోడళ్లను తీసుకువస్తా మంటే ఖర్చెక్కువ అవుతుందని మీరు వద్దంటారుకదా—యిక వాళ్లేం చేస్తారు?

చక్ర—(కోపముతో) ఓసి నీయాస్సుపాడుగా!—నీవూ వాళ్లల్లోనే చేరినావు! మీరంతా వొక్కమాటుగా లేచిపోండి—నేను సుఖపడతాను.

మహా—(నవ్వుచు) అలాగే లేచిపోతాం—నాకు జిగినీ కొనిపెట్టండి.

చక్ర—(మండిపడుచు) ఇఖసీవు పట్టుకుంటే వదలవు. నాసొమ్మంతా నీనగలకే అయింది. నీకు కనపడకుండా పోతేకాని బ్రతకనివ్వవు. (అని మేడ దిగి పెరటిలోనికిం జనును.)

చెంచి—(దాసి) బాగా జీతం యిప్పించారు కారు. నేను పిల్లల్తో వస్తులుమాడి మీనవుకరీ చేస్తూన్నాను.

చక్ర—(అదరిపాటుతో) ఓసిముండా!—పెరట్లో నీవు సిద్ధమైనావు! (అని పెరటితలుపు తెరచుకొని వెలుపలికిం జనును.)

ఒకపురుషుండు—(సమీపించి) అయ్యా! తమ రీపుస్తకం తప్పకుండా చిత్తగించాలి—మనవూళ్లో అంతా కొన్నారు.

చక్ర—ఏమిపుస్తకం?

పురు—చిత్రాభ్యుదయనాటకమండి.

చక్ర—అంటే?

పురు—చిత్రాంగీసారంగధరులకథే కాని, మామూలుమోస్తరు రంకుగాథమాత్రం కాదు. బహుచిత్రంగా వుంటుంది, చదివితీరాలి. పామరులూ, పండితులూ కూడా తృప్తికలిగించినపుస్తకం యిదొక్కటే.

చక్ర—కరీదెంత?

పురు—ఒకరూపాయేనండీ—

చక్ర—వదవద—రూపాయకు పదిచెంచునాటకాలు వస్తాయి.

పురు—నామాట వినండి—మళ్లీ కావాలంటే యింతలో దొరకవు. నూటయేభై పేజీలపుస్తకం—రూపాయికోసం చూడకండి—యిందండి. (అని యివ్వఁబోవును.)

చక్ర—వద్దంటే వదలవు-నీకు మతి పోయిందా యేమి-లే-దారి కడ్డంలే (తనలో) వీడు విడిచేలాగు లేదు-యెక్కడకు పోతే అక్కడే యేదోఒకటి వస్తూవుంది. (అని వెనుకకు మరలి, లోపలికిం జని తలుపు మూసి నడచుచు

తన (లో) అబ్బబ్బా! నాకు బ్రతికేమెత్తు [illegible] వున్నది! వీళ్లను చూస్తూవుంటే యేదోవిధంగా నాదగ్గర డబ్బులాగాలని చూచే వాళ్లే! పిల్లదానికి మొక్కుబడి డబ్బు తెచ్చి యిచ్చాను! ఒకరూపాయి ఖర్చు పడితే అది మళ్లీ యెలా వస్తుంది? ఒకవేళ వస్తుందనుకుందాము-యెందుకు ఖర్చుపెట్టాలి?

చక్రవర్తిగారు ఈవిధముగా [illegible] నిలిచిన చోట నిలువక తిరిగి తిరిగి తుదకు భోజనమున [illegible] నిరంతరము [illegible]చుండెను. [illegible] కుండెడు బోడు [illegible]! కోశాగారము (Bank) [illegible] కష్టార్జితధనమును గాపాడుటకే కాని మట్టుట కవకాశము లేనట్లు [illegible] ధనమును స్పృశించుటకే కాని యనుభవించుట కవకాశము లేదు. చక్రవర్తిగారు భోజనముకడకు బోవుచుండగా రామయ్య లోపలికి వచ్చి సుబ్రహ్మణ్యంగారు వచ్చిరని చెప్పెను.

చక్ర—ఏ సుబ్రహ్మణ్యము?

రామ—తమ అల్లుడుగారి అన్నగారండి, యిప్పుడే పడవదిగి వచ్చారు.

చక్ర—ఓహో యితడా-యేమన్నాడు?

రామ—నే నేమీ అనలేదు- సావిట్లో కూర్చోబెట్టి, లోపల వున్నారో లేరో చూచి వస్తానని చెప్పి వచ్చాను.

చక్ర—మంచిపని చేశావు. భోంచేసి కోర్టుకు వెళ్లినారట అని చెప్పి, యొకరోడి నుంచో పైలవచ్చిందికాబట్టి యికరూడ భోజనానికి వీలులేదని చల్లగా సాగనంపు.

రామ—చిత్తం. (అని వెళ్లును)

× × × ×

× × × ×

మధ్యాహ్నము చక్రవర్తిగారు లోపలినసావడిలో నొకప్రాంతగోనె నంచిపైన గూరుచుండి, కాలక్షేపభయముచేత, యెదుటనున్న చేతిపెట్టెలోని పత్రములన్నింటిని పైకిదీసి జాగ్రతగాం బరిశీలించుచుం బారాయణము చేయుచుండిరి.

శాస్త్రి—(రాగములో) ఐశ్వర్యకారకంగా ఆయుత్నమున్ని కలగడానికి మార్గమేమి చెప్పవలసిందన్న అశాగేస్సరకి, భీష్ములవారు రంభూవున్నారు.

చక్ర—(తల పైకెత్తి) ఏమిటీ! భాగ్యం కలగడానికి మార్గం చెపుతారా? చదవండి—చదవండి—ఆ గాంటి మాకమాటూ వినివించారు కారేమి?

శాస్త్రి—(రాగములో)

కం. "దానముచే నైశ్వర్యము। తానంతటఁ దాన కలుగుఁ దప్పదు భువిలోఁ
గాన సిరిఁ గోరువారలు। దానము సేయంగవలయు ధరిత్రీనాథా!"

చక్ర—(అసహ్యముతో) ఏడిసినట్టే వుంది—చివరకి దానం చెప్పాలి! [illegible] మతి పోయింది. అన్నట్టు కాదు కాదు [illegible] పరుశురాముడు [illegible] మాపో చావడానికి సిద్ధంగా వున్నాడు కాదూ—సన్నిపాతి సుమ్మా ప్రవేశించింది. అందుమూలాన్ని సంధిలో యిలాగ పేల్తున్నాడు. లేకపోతే యింత సందర్భంలేకుండా వాగడు. వున్నదికాస్తా దానం చేస్తే దరిద్రం వస్తుందికాని, భాగ్యం యేలా వస్తుంది! యీపాటికి [illegible] కట్టిపెట్టి మీరు వద్దండి.

శాస్త్రి—(పుస్తకమునుమూసి) రేవు ముక్కోటియేకాదశి-పుణ్యకాలం వుంటుందా?

చక్ర—ముఖ్యంగా వుంటాను—నాకు వుపోషం అంటే పండగే.

శాస్త్రి—ద్వాదశినా దేవనైనా, యిద్దరు బ్రాహ్మణులకు

చక్ర—అదిమాత్రం నాకు గిట్టదుసుమండీ. వుపోషం ముఖ్యం అని వుందికాని, బ్రాహ్మణులకు పెట్టమని యెక్కడ వుంది?

శాస్త్రి—లేకేమండి—అనేకచోట్ల వుంది.

చక్ర—వుంటే వుందికానీ, నావని చెడిపోతే [illegible] (అని శాస్త్రి ముఖవంకఁ జూచును)

శాస్త్రి—(నివ్వెఱపోయిచూచును)

రామ—(ప్రవేశించి) [illegible] చందాకు వచ్చారండి.

చక్ర—మామూలు లేందేనా?

రామ—నిరుడు శాస్త్రులుగారు బలవంత పెట్టడంచేత [illegible] యిచ్చాము.

చక్ర—అప్పుడు [illegible] ఆయన [illegible] వుందికనక మాట [illegible] యిచ్చాము. యిలా యిస్తూ వస్తున్నానా? అయినా ఆడపిల్లలకు చదువేమిటి? వుద్యోగాలు చేస్తారా, [illegible]? చదువులు వచ్చాక మొగవాళ్లే చెడిపోతున్నారు—[illegible] పనికి వస్తారా?

రామ—యేమని చెప్పనండి?

చక్ర—జబ్బుగావుంది వరున్నారని చెప్పు.

రామ—పురాణంశాస్త్రులుగారు మీరు సావిట్లో కూర్చున్నట్టు చెప్పినారు.

చక్ర—ఇప్పుడే కాలుసుప్పి వచ్చిందని చెప్పు. చూడా—యీతురాణింబ్రహ్మస్త్రీ యింక మనయిష్టంలోకి రానివ్వకూ ?

రామ—చిత్తం-(అని వెళ్లును)

* * * * *

చక్రవర్తిగారు ప్రతిదినమును సూర్యాస్తమయ సమయమున భోజనము చేసి, పదిగంటలవఱకును నిద్రించి, తరువాత మేలుకొని, దొంగలభయముచేత సూర్యోదయ మగువఱకు మేడమీఁదినుండి క్రిందికిని, క్రిందినుండి మేడమీఁదికిని మాత్రమే కాక నడుమ నడుమఁ బ్రతికవాటమును కడవను బోయి పరిశీలించుచు నీ మధ్య మధ్య పెరటిలోపలికిఁగూడఁ బోయి గోడలను చెట్లను పొదలనుగూడ జాగ్రత్తగాఁ బరీక్షించుచుందురు. అట్లాయన నడయాడునప్పుడు కుడిచేత నొకదివ్వెయు, నెడమచేత నొకఘంటయుఁ బండ్ర నొకచేతికర్రయు నుండును. తోటలో సర్పములు మొదలగు విషజంతువు లున్నచో నవి యాచప్పుడు విని తొలఁగిపోవు నను నభిప్రాయంబున ఘంటను ప్రయోగించుచు, దొంగ లెవ్వడనేని దాఁగియుండు రనుశంకచే దీపపువెలుగునఁ బ్రతిస్థలము సరిగ విలోకించుచుఁ బ్రతిరాత్రియు జాగరమును, గృహప్రదక్షిణమును సలుపుచుందురు. మఱియు, నెలుకలు గాని పిల్లులు గాని యేమూలనైన రవంతచప్పుడు చేసినచో నింటిలోనివారి నందఱిని మేలుకొలిపి పొరుగువారికిఁగూడ నిద్రాభంగము కలుగునంత యట్టహాసము చేయుచుందురు. వెండియు, వీథిలో నెచ్చటనేని కుక్క యఱచినచో దొంగలు వచ్చుచున్నారను నూహచే బిగ్గఱగా భగవన్నామస్మరణము ప్రారంభించి చిన్ననాఁడు బడిలోఁ జదువుకొనిన దాశరథీశతకమును పారాయణము చేయుచుందురు.

మఱొకనాఁటిరాత్రి యాయనభార్య, పం[illegible]వాఁడు వెంటరాగా హరికథ వినుటకు దేవాలయమునకు కరిగెను. పెద్దకుమారుఁడు వేశ్యయింటికిని, రెండవవాఁడు చీట్లాటకును, మూఁడవవాఁడు నాటకము చూచుటకును పోయిరి. చక్రవర్తిగారుమాత్రము వాడుకచొప్పునకంటె నెక్కుడుజాగ్రత్తగా సందులను గొందులను బరిశీలించుచు నింటనుండిరి. అర్ధరాత్రము గడచినవెనుక నొకప్పు డాయన పెరటిలో నుండగా, కదళీచెట్టుమీఁది పక్షులు కలకలలాడుచు నొక్కసారిగాఁ బైకెగసెను. చక్రవర్తిగా రాచప్పుడు విని త్రుళ్లిపడి చేతనున్న దీపమును విడిచిపెట్టఁగా నది క్రిందఁబడి యాఱిపోయెను. ఆప్రదేశమంతయు దట్టముగాఁ జెట్లచే నిండియుండుటవలన నాయన భయమునకుఁ జీకటికూడఁ దోడుపడి మఱింత వడకింపసాగెను. అంతలో నొకచెట్టుచాటునుండి తటాలున నెవఁడో వచ్చి యాయనకుత్తుకఁ బట్టుకొనఁగా మఱియొకఁడు వచ్చి బలవంతముగా నోటినిండ గుడ్డలు కూరెను. అంతలో నింకను గొందఱు వచ్చి చక్రవర్తిగారి నొకచెట్టునకంటఁదీసి చేతులు వెనుకకు విరచి కట్టిరి. పిమ్మట వారిలో

మూకొందు ఖర్జీనాను మూసి యాయనకడ కావలిగా నుండి మిగతవా రాయన ములనున్న తాళములకు త్తిని పెరికికొని లోపలఁ ప్రవేశించిరి.

× × × × ×

× × × ×

ద్వాదశినాఁటియుదయమున చక్రవర్తిగారు మిక్కుటమైనాందోళనతో సావడిలో కూరుచుండి, మాటిమాటికి, నెగడుబడిన చేతులవ్రేళ్ళు విరుచుకొనుచు నిట్లు తలపోయం దొడంగిరి. "అన్నా ! యెంతపని జరిగినది ! యిన్నాళ్ళు నుంచీ పెంచి పెంచి ఒక్కసారిగా వీళ్ళకు వప్పగించాను ! తెల్లవాళ్ళూ వాళ్ళ యిష్టంవచ్చినట్లు మోసుకుపోయారు. పోలీసువారూ ఇంతా యెక్కడదాచారో తెలియదు. బోషాణంలోవున్న నగలపెట్టెలూ—రూపాయలసంచులూ కాక, యినపపెట్టెలోవున్న నోట్లన్నీ పట్టుకుపోయారు సరికదా—యేమూలనో పెట్టిన దస్తావేజులుకూడా తీసుకుపోయారు ! ఒకటా, రెండా—దస్తావేజులుగాక రొక్కం ముప్పైవేలకు పైగా నష్టపడుతూవుంది. దస్తావేజులనష్టం అంతకంటె యెక్కువవుంటుంది కాని, తక్కువుండదు ! (గుండెలు బాదుకొనుచు) హామ్మయ్యో ! హామ్మయ్యో ! ఒక్కసారిగా యింతనష్టమా ! ఈసంగతి పైకిచెప్పకుంటే వకనష్టము—చెప్పకపోతే వకనష్టము ! (ఆలోచించి) మొత్తంమీద వెల్లడి చేయకపోవడమే మంచిది, యేమో—

రాము—(వేగముగా వచ్చి) అయ్యా ! మనకు మాగొప్పనష్టం వచ్చింది !

చక్ర—(పండ్లుపటపట కొరుకుచు) ఓరిదున్నపోతా నోరుమూయ్—అప్పుడే నీ కెలా తెలిసింది ?

రాము—బాజారులో అంతా చెప్పుతుంటున్నారు.

చక్ర—అయ్యో అయ్యో ! అప్పుడే నలుగురునోళ్ళల్లో పడ్డదీ ! అయితే, యెంతపోయిం దనుకుంటున్నారూ—చోరీ యెవళ్లు చేసివుందు రనుకుంటు న్నార్రా ? నన్ను కట్టిపెట్టిన సంగతికూడా తెలిసింది కాబోలు నేమి !

రాము—(వెల్లఁదనములో) చోరీ యేమిటి! కట్టిపెట్టడం యేమిటి! నేను వెంకటపతి రాజుగారి సంగతి చెపుతున్నాను. ఆయన యిష్టేటు తాకట్టుపెట్టి యీమధ్య మనదగ్గిర రెండులక్షలు బదులు పట్టుకుపోలేదూ—అంతకుపూర్వమే ఆయిష్టేటు వాళ్ళింకొకరికి క్రియం జరిగిందట.

చక్ర—(గుండెలు బాదుకొనుచు) అయ్యో ! అయ్యో ! యింకేమున్నది, కొంప గుండ మయింది ! (కొంచె మాలోచించి తల పంకించుచు) అయినా మన సొమ్ముకు ఫరవా లేదులే—జెయిలు వారంటుకు దరఖాస్తు చేశామంటే, అతడేమన సొమ్ము తెచ్చి యిచ్చివేస్తాడు.

రామ—అయ్యో ! యింగ్లీషువారంటూ—అతడు యెన్నడు కాలం చేశాట్ట !

చక్ర—(ఉలికిపాటుతో) ఏమిటి ! అన్నమాట్లాడకు ! (అని యేమో యనఁబోయి ముందుకుఁ జూచి) ఆవచ్చేవా రెవరో చూడూ-

రామ—పోష్టు బంట్రోతు గారండి-

పోష్టు—(ఒక రిజిష్టరుకవరును ఉత్తరము నిచ్చుచు) రసీదుమీద సంతకం చెయ్యండి-

చక్ర—(తనలో) రిజిష్టరుత్తరం యెవరు వ్రాశారు చెప్మా ! (అని రసీదుమీద వ్రాలు చేసి టపావానిని బంపివేసి) నా చేతులు వణుకుతున్నాయి కానీ, విప్పి చదువు. (అని యుత్తరమును రామయ్య కిచ్చును)

రామ—(విప్పి చదువును) "మహారాజశ్రీ చక్రవర్తిగారికి. మీ ఏజంట్లు 1 పురుషోత్తమును 2 నరసింహము వ్రాసేది యేమనగా మాకు మీరెన్నడూ యేమీ యివ్వకపోవడంచేత మాసొంతఖర్చులనిమిత్తం ఊళ్లో చాలా అప్పులు చేశాము. యిచ్చినవాళ్ళు సొమ్ముకోసం చాలా తొందరపెట్టుతూ వున్నారు. కాబట్టి మాయిద్దరికీ చెరియైదువేల రూపాయలూ యిచ్చినారనటే లేదా మావాటాలు మాకు పంచిపెట్టినారనటే. యీవుత్తరం అందిన యిరవైనాలుగు ఘంటలలోగా మేము కోరినదానిలో యేదోప్రకారం జరిగించని యెడల వ్యాజ్యెం దాఖలుచేయడానికి సిద్ధముగా వున్నాము."

చక్ర—(దీర్ఘనిశ్వాసముతో) ఆరి ! మీదుంపతెగా !—యెంతవారైనారు రా ! మీకు వాటాలు పంచాలా ! పంచినట్టే వుంది [illegible]

ఒకవర్తకుఁడు—(అంతలోఁ బ్రవేశించి) చక్రవర్తిగారూ ! వెంకటసుబ్బయ్య మీ కేమాత్తరం యిన్నాడని ?

చక్ర—ఏ వెంకటసుబ్బయ్య ?

వర్త—పెద్దధాన్యపువర్తకుడండీ.

చక్ర—అతడా—మన కేమీ బాకీ లేఁడు. అయితే, యెందుకోసం ?

వర్త—దివాలా తీసి. యేనాం పారిపోయాడు—

చక్ర—(గుండెలు బాదుకొనుచు) అయ్యో ! అయ్యో ! అలాగా ! ఆమాట చెప్పవేమి ? వాఁడు చాలా యివ్వవలసివుంది. ఇళ్లమీదనూ పొలాల మీదనూ పట్టుకుపోయిన యెనభైవేల రూపాయలకూ భయం లేదు కాని, యీమధ్య నోటుమీఁద తీసుకుపోయిన పదివేలూ పోయినట్టే !

వర్త—ఇళ్లూ పొలాలూ తాకట్టుపెట్టింది యెప్పుడు ?

చక్ర—నిన్న.

వర్త— ఆలాగైనే అదికూడా కృష్ణార్పణమే. యావదాస్తీ నాలుగేళ్లక్రితమే భార్యపేర రాసివేశాడు (అని చెప్పుచు వెళ్లిపోవును.)

చక్ర—(చిత్తవిభ్రమముతో) హా భగవంతుడా! వాస్సాగా యింతనష్టమును కలిగించావా! (అని బిగ్గరగాం గేక వేసి క్రిందం బడును)

రామ—(తొట్రుపాటులో) అయ్యో! అలా పడ్డారేమండీ! (వాని పట్టి లేవనెత్తి భయముతో) సరి, సరి—యిదేమిటి—కళ్లు తేలవేసి—పళ్లు గిట్ట గరిస్తున్నారు! (బిగ్గరగా) ఓ మహాలక్ష్మమ్మగారూ! యింకేముంది. రండి రండి—

మహా—(తొట్రుపాటులో వచ్చి) రామయ్యా! అదేమిటి?

రామ—ఇదేమిటో తరువాత చెపుతాను, ముందు వెలపలపడవేయాలి రండి.

అంతలో వంటవాండును వారిగంపె గోషము విని వచ్చినందున మహాలక్ష్మమ్మను శోకమునకు విడిచిపెట్టి రామయ్య వంటవానితోడంపాటునం జక్రవర్తిగారిని వెలుపలకుం దోడుకొనిపోయి యరుగుమీదను పడవైచెను. నేనలవాటు చొప్పున నిప్పుడుకూడం జక్రవర్తిగా ననిచెప్పితిని. కాని, యమనుష్యపాధి యగా పేరును విడిచి "శవ" మను క్రొత్తపేరును బొర్చెను.

ఓ చదువరులారా! మరణమున నెంతలో నున్నాడో చూచితిరి కదా! ఈపాటిదానికిం జక్రవర్తిగా రెక్కడలేని శాపత్రయమును బొందిరి! ఇట్టి పక్షి వర్తులు మనదేశమున నిప్పు డెందఱో కలరు. తేనెటీగలవలె వారు సర్వవిధములం గూడంబెట్టి లుద కుపరిపాలో చేయుదురు. వా రెంతజాగ్రతగాం గాపాడుచున్నను కాలమువచ్చినప్పుడు వారిలక్ష్మిని రెక్కలువచ్చిన లైగిరిపోవును. కావుననే సిరి మెఱుపువలెం జంచలమైనదని పెద్దలు చెప్పుదురు. అది చేసుకొనుట కష్టముకాని, చెదరిపోవుటకు నిమిషము చాలును. చివరకు వారి కడుపునంబుట్టినవారె వారిలక్ష్మిని బయలకుం దార్చువా రగుదురు.

సాధారణముగా, దరిద్రునికుమారుండు లోభియు, లోభికుమారుండా గర్భశ్రీమంతుడును, ఆగర్భశ్రీమంతుని కుమారుండు దరిద్రుండు నగుచుందురు. అనగా:—దరిద్రునికుమారుండు కష్టించి ధన మార్జించును; కాని, మిక్కిలి లోభియై యింత కడుపునకుసైతముం దినక దానిని భద్రపఱచును. అతనికుమారుండా ర్జనయందలి కష్టమును లేశము నెఱుగనివాండై, తండ్రిచేం గూడబెట్టంబడిన విత్తమును క్రమముగా భాగహరించును. వ్యసనసుఖపారాయణుండైన యతనిచేం జక్కగాం శిక్షింపంబడని యతనికుమారుండు తండ్రిచే భాగహరింపబడంగాం మిగిలిన శేషమును నిశ్శేషము గావించి శీఘ్రకాలములోనే ప్రపితామహుని స్థితికి వచ్చును! దీనింబట్టి చూడ సాధారణముగా భాగ్యము మూండుతరములు

కంటె నెక్కుడుగా నిలుకనట్లు కానంబడుచున్నది. ధనము రథచక్రమువలె నిట్లు దొరలిపోవునది యని సూచించుటకే కావలయును. మన నాటకములన్నియు విక్రమములవలె సుఖప్రదముగాఁ జేయంబడును.

ఓ ఉద్ధాగ్రేసర చక్రవర్తులారా! నూరూరు పదునెనిమిదిలక్షల చతురశ్రు మైళ్ల విస్తీర్ణముకల మనభరతఖండ మించుమించుగా ముప్పదియైదుకోట్ల కొడుకులం గనియెను. భగవద్దత్తమగు స్వాతంత్ర్యానుసారముగా సోదరులమైన మన మీ భూమిని పంచుకొనఁ బూనితిమేని మనలో నొక్కొక్కని కెంతవచ్చునో, దాని వలనంగలుగు రాబడి యెంతయుండునో దయచేసి కొంచెమాలోచింపుఁడు. నిశ్చయముగ మీలెక్కలు మూచుకొందురుకదా- యీలెక్క నొక్కసారియైనఁ జూడుఁడు. తలకొక నాలుగుయకరముల నేలయైన వచ్చునా? [illegible] దడవులు, పర్వతములు, నెడారులు, నదులు మొదలగు వానియాక్రమణముక్రింద నున్నది పోగా వ్యవసాయయోగ్యములగుభూమి యెంతయుండును- దానివలన నొక్కొక్కని కేపాటి వచ్చును! కటకటా! యెంతపాటుపడినను సంవత్సరమునకు ముప్పది నలుబది రూపాయలకంటె నెక్కుడుగావచ్చుట కవకాశము లేదుకదా! ఇట్టిచో లక్షల కొలఁది ధనము మీకెట్లువచ్చినది? అనేకు లనుభవింపవలసిన యంతమొత్తమును మీకడ దాఁచిపెట్టుకొనినచో దాని ననుభవింపవలసిన వారిగతి యేమి కావలసినది! తగ్గి తన నలుగురు కుమారులకొఱకు నాలుగుసోలల బియ్యమును వండఁగా వానిలో బలవంతుఁడైన నొకఁ డాయన్న మంతయు హరించి, దాఁచుకొనినచో మిగతవారుపవాసము మల మల మాడుటకంటెఁ జేయునది లేదుకదా? అట్లనే మీరో నేకు లనుభవింపవలసిన విత్తమును మీరొక్కొక్కరు దాఁచిపెట్టుకొనినచో మిగతవారందఱు దారిద్ర్యదావానలముచే దహింపఁబడవలసిన దేకదా- అందుచే జరుగుచున్నది! దయచేసి యొక్కసారి మీ మేడలమీఁదనుండియైన, వీథులలో నెండ కెండుచు బిచ్చగాండ్రల్లాడుచుందురో విలోకింపుఁడు! వారివంతు సొమ్ము వారికివ్వక మీరు దాఁచిపెట్టుకొనుటయే వారిగతికిఁ గారణము. మీరు వ్యర్థముగా వారిని దుఃఖపెట్టుటయే కాని మీ రెంత దాచిపెట్టినను మీయనుభవమునకు వచ్చునదిమాత్రమే మీసొంతుసొమ్ము. మిగిలినది మీ రనుకొనని యేమార్గమునఁగుండనో యెగిరిపోవును. కాఁబట్టి దానినిమీ చేతులలోనే మీ పేదసోదరులకొసగి, వారివిశ్వాసమునకును, లోకజనముని వాత్సల్యమునకును పాత్రులు కండు.

Printed by B. N. JAGANNADHA ROW,
at the Rammohan Press, Ellore.

10313